స్వాధీనం చేసుకున్న నగదును మీడియాకు చూపిస్తున్న రైల్వే పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో.. రూ. 37,50,000 నగదు పట్టివేత..

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 1: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జీఆర్పీ పోలీసులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చేపట్టిన తనిఖీల్లో ఓ వ్యక్తి వద్ద రూ. 37,50,000 నగదు పట్టుబడింది. సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ కథనం ప్రకారం.. తమిళనాడుకు చెందిన పి. లక్ష్మణ్ రామ్ ఆదివారం రైలులో వచ్చి.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దిగాడు. ప్లాట్‌ఫారం నంబర్-1 నుంచి బ్యాగ్‌తో వస్తున్న లక్ష్మణ్‌రామ్‌ను రైల్వే పోలీసులు తనిఖీలు చేశారు. అతడి వద్ద ఉన్న బ్యాగ్‌లో ఉన్న రూ.37,50,000 నగదు బయటపడింది. ఈ నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదును ఐటీ శాఖకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. రైళ్లలో నగదు, బంగారం, వెండి ఆభరణాలు రవాణా చేసే సమయంలో సరైన పత్రాలతో తీసుకెళ్లాలని రైల్వే పోలీసులు సూచించారు.

వడదెబ్బతో ఒకరి మృతి

కాచిగూడ, ఏప్రిల్ 1: వడదెబ్బతో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ ఎస్సై పి. రవికుమార్ కథనం ప్రకారం.. కాచిగూడ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని (50) ఓ వ్యక్తి వడ దెబ్బతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి ఒంటిపై గోధుమ రంగు చొక్క, కాకి రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712660543లో సంప్రదించాలని ఎస్సై సూచించారు.

సైబరాబాద్‌లో ముమ్మరంగా తనిఖీలు

అక్రమ డబ్బు, మద్యం రవాణాపై జల్లెడ పడుతున్న పోలీసులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. కమిషనరేట్ పరిధిలోని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మెదక్ నియోజకవర్గం పరిధిలోని పటాన్‌చెరు, మహబూబ్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని షాద్‌నగర్ తదితర ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలతో పాటు పార్లమెంట్ నియోజకవర్గాల సరిహద్దులు, డీసీపీ జోన్ల సరిహద్దులు, సమస్యాత్మక ప్రాంతాల్లోనూ ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ప్రతి చెక్‌పోస్ట్ వద్ద స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు, ఆబ్కారీ, ఐడీ, రెవెన్యూ అధికారులు సైతం తనిఖీలు నిర్వహిస్తున్నారు. బయట నుంచి కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే వాహనాలు, కమిషనరేట్ పరిధిలో నుంచి బయటకు వెళ్లే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బును తరలిస్తూ.. తనిఖీల్లో సరైన పత్రాలు చూపించని నగదును సీజ్ చేసి, ఐటీ అధికారులకు అప్పగిస్తున్నారు. నగదుతో పాటు ఓటర్లను మభ్యపెట్టేందుకు రవాణా చేసే మద్యంపై కూడా ఆబ్కారీ శాఖ అధికారులతో పాటు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు కమిషనరేట్ పరిధిలో రూ. 1.60 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. దీంతో పాటు అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.50 లక్షల విలువైన మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలను కూడా పట్టుకుని, సీజ్ చేశారు. సాధారణ ప్రజలు రూ.50వేల కంటే ఎక్కువ నగదును ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకెళ్తున్నప్పుడు సరైన పత్రాలు వెంట పెట్టుకోవాలని, అధికారులు తనిఖీ చేసిన సమయంలో నగదుకు సంబంధించి సరైన పత్రాలు చూపించాలంటూ పోలీసు ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు వంటివి రవాణా చేసినా, పంపిణీ చేసినా.. ఎన్నికల నియమావళి ప్రకారం చట్టరీత్యా చర్యలు తప్పవని సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి హెచ్చరించారు.

తనిఖీలు ముమ్మరం

ఇప్పటి వరకు రూ.3.28 కోట్ల నగదు స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): లోకసభ ఎన్నికల నేపథ్యం.. ఎన్నికల నియమావళి అమలులో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు రూ.3.28 కోట్ల నగదును పట్టుకొని, సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ.కోటి 13 లక్షల విలువ గల ఇతర వస్తువులు పట్టుకున్నట్లు చెప్పారు. వీటితో పాటు 18,752 లీటర్ల మద్యం పట్టుకొని, 122 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 2,144 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేశారని చెప్పారు. కాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.9.54 లక్షలు పట్టుకున్నట్లు తెలిపారు. ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పార్కింగ్ విషయంలో గొడవ

రాడ్లతో దాడి చేసిన బౌన్సర్లు

బంజారాహిల్స్, ఏప్రిల్ 1: పబ్ ఎదుట కారు పార్క్ చేసిన వ్యక్తిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడిన బౌన్సర్లపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మాదాపూర్‌లోని కాకతీయ హిల్స్‌లో నివాసముంటున్న వ్యాపారి మైపాటి భార్గవ్ ఆదివారం రాత్రి 9.30 సమయంలో ఫిలింనగర్ రోడ్ నం. 1లోని కేఫ్ మిలాంజ్‌కు వచ్చారు. అక్కడ కారు పార్కింగ్ చేసేందుకు ప్రయత్నించగా.. స్థలం లేకపోవడంతో ముందుకు వెళ్లి పార్క్ చేయాలని భావించారు. సమీపంలో ఉన్న పోపో బాప్ అనే పబ్‌కు సమీపంలో కారును పార్క్ చేసిన భార్గవ్‌తో ఆ పబ్‌కు చెందిన బౌన్సర్లు వాగ్వాదానికి దిగారు. కారును వెంటనే తీయాలంటూ చెప్పగా, రోడ్డుపక్కన పార్క్ చేశానని, పబ్‌కు సంబంధం లేదంటూ ప్రశ్నించాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన ముగ్గురు బౌన్సర్లు.. అతడిపై పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. అంతటితో ఆగక.. రాడ్స్‌తో దాడికి దిగారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన భార్గవ్ అర్ధరాత్రి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోపో బాప్ పబ్‌కు చెందిన బౌన్సర్లపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని..

దుండిగల్, ఏప్రిల్ 1: వాటర్ ట్యాంకర్ ఢీకొని ఓ వ్యక్తి మరణించాడు. ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చందానగర్‌కు చెందిన రాజు (54) సూరారంలోని హెచ్ఎండీఏ ఫారెస్ట్ అకాడమీలో వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం తన విధులను ముగించుకొని స్కూటీపై చందానగర్‌కు వెళ్తుండగా.. మార్గమధ్యలో ఉన్న ఉల్లాస్‌దాబా వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన వాటర్ ట్యాంకర్ రాజు స్కూటీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాజు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సౌత్ ఇండియన్ ఫేమస్ ఆస్ట్రాలజర్

★మీ జాతకంలో ఉన్న గ్రహపీడ వలన కష్టాలు పడుతున్నారా? వివాహం, భార్యాభర్త, అత్తాకోడళ్ల మధ్య ఘర్షణలు! తరచూ వాహన ప్రమాదాలు, ప్రేమ వైఫల్యం, స్త్రీపురుషుల ఎటువంటి సమస్యలకైనా సంప్ర: 6 నెం. X రోడ్. Ph: 9490086500. NT-328112

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

TOURS & TRAVELS

★18/05 - 8 జ్యోతిర్లింగాలు, 4 ధామములు, సముద్రంలో శివలింగాలు 13 రో॥, 22 యా॥; ★08/06 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★26/06 - ఢిల్లీ, హరిద్వార్, బద్రీ, కేదార్ 14 రో॥; ★07/09 - కాశీ, గేహాల్, ముక్తినాథ్; ★25/01/2025 - గిరిజాదేవి, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE

★Open Plot 600 Sq.yards, East Facing @ 6,000/- per yard at Shamshabad, Near Airport, Narkuda Village. Ph: 8977515389. NT-327873

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

PLOT FOR SALE

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★7th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-340401

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ప్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

PLOT FOR BUY/SALE

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

FLAT FOR SALE

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadi guda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

WANTED

jobs Apply Now!

★Wanted Surveyors. It is not Marketing. Male / Female. Cont: 9492668282. NT-327987

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

WANTED

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె॥కాలర్; డే॥ఎంట్రీ; సె॥గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

CHANGE OF NAME

★నేను, షేక్ అహమదునిసా బేగం, W/o. షేక్ షానవాజ్ ఖాన్, R/o. ఇం.నెం. 3-2-167/2/11, ఫ్లాట్ నెం. 107, సాయిలక్ష్మి రెసిడెన్సీ, హైదర్‌గూడ, రాజేంద్రనగర్, రంగారెడ్డి-500 048. నా పాన్ కార్డ్ నెం. ALSPS1251Qలో నా తండ్రి పేరు అబ్దుల్ రషీద్ షేక్ అని పేర్కొనబడినది మరియు నా పాస్‌పోర్ట్ నెం. G1895981లో నా తండ్రి పేరు అబ్దుల్ రషీద్ అని పేర్కొనబడినది. కావున, పేరు మరియు వ్యక్తి రెండూ ఒకటే అని తెలియజేయడమైనది. NT-327874

★I, SHAREEFA, W/o. Mohammed Sajjad Ali, R/o. SRT-46, SRT Colony, Sanathnagar, Hyderabad, Telangana-500 018 have Changed My Name to SHAREEFA KHANAM for all future purposes. NT-33550

★I, MADHAVI PANTULU, D/o. Vedula Mahadevam Pantulu, H.No. 7-1-57, F.No. 302, Anand Meadows Apts., Shyam Karan Road, Ameerpet, Hyd. Changed My New Name as VEDULA MADHAVI PANTULU all Record purpose. NT-97032

★I, BOJJA APARNA, W/o. Jangam Surender Reddy, R/o. H.No. 3-1-686/P25, Road No. 5, Kakatiya Colony, LB Nagar, Hyderabad, TS-500 074. I have Changed My Name from BOJJA APARNA to JANGAM APARNA REDDY for all purpose. NT-320403

★I, ERANKI VENKATA NAGALAKSHMI, W/o. Yelchuri Tirumala Rao, R/o. H.No. 3-39, Almasguda, RR Dist., Telangana-500 058. My Son YELCHURI KARTHIKEYA KRISHNA CHAITANYA Passport No. R2053207 My Name was wrongly mentioned in Passport ERANKI NAGALAKSHMI and actually My Correct Name as ERANKI VENKATA NAGALAKSHMI it was true this is Passport purpose. NT-327991

★I, SHWETA BHANGDIYA, W/o. Prashant Pramodkumar Bhangdiya, R/o. 3-2-308, 3rd Floor, Flat No. 307, Jasmine Apt., Quality Gardenia, Chappal Bazar, Kachiguda-27 have Changed My Name to SHWETA PRASHANT BHANGDIYA for all purposes. NT-97032

LOST

★I, KOTHA BUCHI REDDY, S/o. K.Rukka Reddy, R/o. H.No. 6-2-6/4-A, Jyothi Nagar, Jangaon, Jangaon District, T.S. I have Lost My Original Document bearing Doct.No. 16751/2018, while travelling from Boduppal Ambedkar Statue to Uppal Bus Depot. If found, pls. Contact: Ph: 9701519016. NT-328113

★I, PRAJWALA PAREDDY, D/o. Pareddy Manohar Reddy, H.No. 12-1-103/76, Pareddy's Nilayam, Bandlaguda, Nagole, Hyderabad-500 068. That My Son Master VARRE AARYAANSH REDDY Lost his Original Passport bearing No. M8929156 while renovation of My house work. If anyone found, please Contact: 6304669913. NT-340402

★I, SRI KOTHA HARISH KUMAR, S/o. Kotha Shiva Kumar, R/o. H.No. 5/A, Ashwini Nagar Colony, West Marredpally, Secunderabad, Hyderabad, TS-500 026. I Lost My Original Sale Deed Document bearing No. 3450/2013 while travelling from My Residence to SRO, Malkajgiri. If anybody found, please Contact: 9581424321. NT-311976

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

ప్రకటనల కొరకు "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 40-41, 5వ ఫ్లోర్, 1-8-3, Krishnapuram, Rd. No. 13, Banjara Hills, Hyderabad City. Cell: 9848077857

బంజారాహిల్స్, సికింద్రాబాద్ : 9182777202 | అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మనస్తాపంతో ఆత్మహత్య

ఎర్రగడ్డ, ఏప్రిల్ 1: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. కర్నూలు జిల్లాకు చెందిన రఘు (49) కుటుంబ సభ్యులతో కలిసి చాలా కాలంగా బోరబండలో ఉంటూ.. ఓ టీవీ చానల్‌లో రిపోర్టర్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల అతడు కుటుంబ కలహాలతో ఇబ్బంది పడుతున్నాడు. మనస్తాపానికి గురైన అతడు సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య ఇంటికి వచ్చి చూడగా.. రఘు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. చికిత్స నిమిత్తం అతడిని మాదాపూర్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా.. అప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు పేర్కొన్నారు. బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ కలహాలతో..

దుండిగల్, ఏప్రిల్ 1: మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సూరారం పోలీసుల కథనం ప్రకారం.. సూరారం కాలనీలోని రాజీవ్‌గృహకల్ప సముదాయంలో ఉంటున్న దత్తు (30) కూలీ. అతడి వివాహం ఏడాది కిందట జరిగింది. కొద్ది రోజులుగా అతడు మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు. దీంతో రెండు నెలలుగా కూలీ పనులకు కూడా వెళ్లడంలేదు. దీంతో కుటుంబ సభ్యులతో గొడవలు జరుగుతున్నాయి. సోమవారం తెల్లవారు జామున కూడా ఇదే విషయంపై భార్య, తల్లితో గొడవ జరిగింది. కోపంతో అతడు ఇంటిలో కూరగాయలు కోసే కత్తితో మణికట్టు వద్ద చేతిని కోసుకున్నాడు. ఆ తర్వాత తన గదిలోకి వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఆర్థిక ఇబ్బందులతో..

మేడ్చల్, ఏప్రిల్ 1: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మేడ్చల్‌లో జరిగింది. బాలానగర్‌కు చెందిన పొట్టు నరేందర్(42) మందుల దుకాణంలో పని చేస్తున్నాడు. కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు రావడంతో ఇంటికి దూరంగా ఉంటున్నాడు. దాదాపు 20 రోజుల నుంచి కుటుంబానికి సంబంధం లేకుండా ఉన్నాడు. ఆదివారం మేడ్చల్ పట్టణంలో ఉన్న ఓ లాడ్జికి వచ్చాడు. అక్కడి నుంచి తన భార్యకు ఫోన్ చేసి, ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పాడు. వెంటనే అప్రమత్తమైన ఆమె.. పోలీసులతో కలిసి లాడ్జికి వచ్చింది. అప్పటికే క్రిమిసంహారక మందు తాగిన నరేందర్ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

పనుల్లో నిర్లక్ష్యం.. వృద్ధుడి దుర్మరణం

కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 1: జల మండలి ఆధ్వర్యంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ పనుల సందర్భంగా నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేట సమీపంలోని మినీ గుల్షన్ కాలనీకి చెందిన గులాం మహ్మద్ (78) విశ్రాంత బీహెచ్ఈఎల్ ఉద్యోగి. ఆదివారం సాయంత్రం బైక్‌పై టోలీచౌకి వైపు వెళ్తున్నాడు. సూర్యానగర్ కాలనీలోని టయోటో సర్వీస్ సెంటర్ వద్దకు రాగానే.. రోడ్డుపై ఉన్న గుంతల కారణంగా బైక్ అదుపుతప్పి.. జలమండలి అండర్ గ్రౌండ్ సివరేజ్ లైన్ కోసం తవ్విన భారీ గోతిలో అతడు పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో చేర్చగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండానే ప్రధాన రోడ్డుపై తవ్వకాలు జరిపారని, సివరేజ్ లైన్ పనుల వల్లే తన తండ్రి ప్రమాదానికి గురై మృతి చెందాడంటూ మృతుడి కుమారుడు మహ్మద్ అమీర్ సయీద్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పనులు నిర్వహిస్తున్న సంస్థతో పాటు జలమండలి అధికారులపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

బతుకు భారమై.. అక్కా.. తమ్ముడి ఆత్మహత్య

వెంగళరావునగర్, ఏప్రిల్ 1: కన్నోళ్లు కాలం చేశారు.. ఆర్థిక ఇబ్బందులు వెంటాడాయి. బతుకు భారంగా మారడంతో.. అక్కా, తమ్ముడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. సూసైడ్ నోట్ లభించడంతో.. ఆత్మహత్యగా పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై బాల్‌రాజ్ కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్ డివిజన్ సంతోష్‌గిరి బస్తీలో నివాసముంటున్న రాజశ్రీ(30), సాయికుమార్ (28) అక్కా.. తమ్ముడు. వీరి తల్లిదండ్రులు మరణించాడు. రాజశ్రీకి తొమ్మిదేండ్ల కిందట అదే ప్రాంతానికి చెందిన నర్సింగరావుతో వివాహమైంది. కాపురంలో కలతలు రావడంతో పుట్టింటి వద్దే ఉంది. ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి. ఆమె తమ్ముడు సాయికుమార్ ఓ హోటల్‌లో పనిచేయగా వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తూ.. ఇద్దరు కల్లుకు అలవాటుపడ్డారు. వీరిద్దరి మానసిక స్థితి కూడా సరిగా లేదు. చాలాసార్లు ఒంటిపై సరిగా దుస్తులు లేకుండానే ఇంటి బయటకు రావడంతో స్థానికులు వీరికి బట్టలు కొనిచ్చారు. బతుకు భారంగా ఉందంటూ.. తానుపడ్డ కష్టాలను రాజశ్రీ సూసైడ్ నోట్‌లో రాసింది. సోమవారం వీరి ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించి, పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఇంటి తలుపుపగులగొట్టి లోనికి వెళ్లి చూడగా.. రాజశ్రీ, సాయికుమార్ మృతదేహాలు కనిపించాయి. మృతదేహాల ఆధారంగా.. రాజశ్రీ ఐదు రోజుల కిందట, సాయికుమార్ రెండు రోజుల కిందట మరణించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా వీరిద్దరు ఎలా మరణించారన్న విషయం తెలుస్తుందని, కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాల్‌రాజ్ తెలిపారు.

క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యం.. కార్మికుడి మృతి

కుత్బుల్లాపూర్: క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ కార్మికుడు మృతి చెందాడు. పేట్ బషీరాబాద్ ఎస్ఐ ధర్మేశ్ కథనం ప్రకారం.. దూలపల్లిలోని చైనాబజార్‌లోని భవానీ గాల్వనైజింగ్ కంపెనీలో ఓం ప్రకాశ్ మహాత్ (49) హెల్పర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం క్రేన్ పైకి వెళ్లే సమయంలో హుక్కు సరిగా లాక్ కాకపోవడంతో.. అన్‌లాక్ అయ్యి.. మహాత్ తలపై పడటంతో చనిపోయాడు. క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారని పోలీసులు తెలిపారు.

వెయ్యి సైలెన్సర్లు ధ్వంసం

సిటీబ్యూరో: ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్చి, పెద్ద ఎత్తున శబ్దం చేసే వాటిని అమర్చి రోడ్లపై న్యూసెన్స్ చేస్తూ.. శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనదారులను నగర ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. 1910 కేసులు నమోదు చేసి..వెయ్యి సైలెన్సర్లను తొలగించి ధ్వంసం చేశారు.

RBL BANK — RBL బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 1వ లేన్, షాహుపురి, కొల్హాపూర్-416001.
ప్రాంతీయ కార్యాలయం: హంసాలయ బిల్డింగ్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, 15, బరఖాంబ రోడ్, న్యూఢిల్లీ-110001.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (SARFAESI చట్టం, 2002 క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)